10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

గురువారం | 16 జనవరి 2025 | పేజీలు 8




2024 జూలై 3న మున్సిపల్ కూల్చివేసిన అక్రమ షెడ్డు..ఫైల్‌ఫోటో..

మున్సిపల్ అధికారుల సౌజన్యంతో కూల్చివేసిన షెడ్డును.. వెంటనే నిర్మించిన బీఆర్ఎస్ కౌన్సిలర్..



# బీఆర్ఎస్ నేతల అక్రమ నిర్మాణాలకు..! కమిషనర్ -తహాశీల్దార్ అండ..?

**మొక్కుబడి చర్యలతో"హెచ్‌ఎండిఏ-లోకల్‌బాడీస్" ఆదేశాలు బుట్ట దాఖలు..**

- కట్టడి చేయాల్సిన రెవెన్యూ, మున్సిపల్ అధికారుల కాసులకు కక్కుర్తి..?
- అక్రమ కట్టడానికి రెవెన్యూ "క్లారిఫికేషన్" కోసం కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ ఉత్తరం..
- సమాచారం కోసం మాత్రమే అంటూ..దుండిగల్ తహశీల్దార్ మతీన్ తెలివిగా ప్రత్యుత్తరం..
- నేతలతో కుమ్మక్కై..! అత్యుత్సాహం ప్రదర్శించిన అధికారుల చేతివాటం లేఖలతో బట్టబయలు..?

- "దుండిగల్ మండలం-దుండిగల్ మున్సిపల్" రెండు శాఖల సమిష్టి కృషితో అక్రమార్కులకు సహకారం..
- బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 128 పట్టా భూమితో..! సర్వే నెం.131 ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఒకరు..!
- టెక్ మహీంద్రా కాంపౌండ్‌ను ఆనుకుని సర్వే నెంబర్ 77, 78 లో భారీ అక్రమ షెడ్డు కట్టడంలో మరొకరు..!
- ఇద్దరు నేతల అక్రమ నిర్మాణాలపై చర్యలకు 2024 ఫిబ్రవరి 6న హెచ్‌ఎండిఏ-లోకల్‌బాడీస్‌కి లేఖ..
- 2024 జూలై 3న బీఆర్ఎస్ నేతకు చెందిన భారీ షెడ్డు నిర్మాణం కూల్చివేసిన మున్సిపల్..!
- అక్టోబర్ 17న మరో బీఆర్ఎస్ నేత అక్రమ నిర్మాణం పై రెవెన్యూ, మున్సిపల్ మొక్కుబడి చర్యలు..!
- ఆతర్వాత ఇద్దరు బీఆర్ఎస్ నేతల సంబంధిత అక్రమ నిర్మాణాల్లో యధావిధిగా పనులు పూర్తి..

మాధవ్ పత్తి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 15:**

కట్టడిచేయాల్సిన అధికారులు కాసుల కక్కుర్తితో.. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు.. ఈ వ్యవహారంలో "రెవెన్యూ, మున్సిపల్" అధికారులు "హెచ్‌ఎండిఏ-లోకల్‌బాడీస్" ఆదేశాలను ధిక్కరించి అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు.. రెండు శాఖల అధికారులు అక్రమార్కుల ముడుపులకి తలొగ్గి..! ధనార్జనే ధ్యేయంగా ప్రభుత్వ విధులకే కళంకం తెస్తున్నారు..ఆ ఇద్దరు అక్రమ నిర్మాణదారులు బీఆర్ఎస్ నేతలు కావడంతో..!మూడు అక్రమ కట్టడాలకి అనుమతులు లేకపోయినా..! కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ ఆరంభం నుండే సహకరిస్తుండగా..! రెవెన్యూ తరపున ముగ్గురు తహశీల్దార్‌ల హయాంలో..! ప్రభుత్వ భూమి సరిహద్దు వివాదంపై రెవెన్యూ "ఎన్‌వోసి" ప్రస్తావన లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.. నేతల అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోలేని, తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్ "ఉత్తర-ప్రత్యుత్తరాలు" ఇద్దరి చేతివాటాన్ని బట్టబయలు చేస్తున్నాయి.. ప్రశ్నించే వారు లేకపోతే ప్రజల ఆస్తులను కట్టబెడతారా..? ఉత్తర ప్రత్యుత్తరాల్లో ప్రభుత్వ భూమి కబ్జాను పేర్కొన్న రెవెన్యూ తహశీల్దార్, చర్యలెందుకు తీసుకోలేదు..? అక్రమ నిర్మాణాలపై(ఒక కౌన్సిలర్ షెడ్డు, మరొకరి భవన నిర్మాణాలు) హెచ్‌ఎండిఏ, లోకల్‌బాడీస్ ఆదేశాలతో పాక్షిక చర్యలు చేపట్టిన కమిషనర్, మళ్ళీ నిర్మాణం పూర్తి చేసినా చర్యలు ఎందుకు లేవు..? ముడుపులే కారణమా..? రెవెన్యూ, మున్సిపల్ అధికారుల విధులు ఇందుకోసమేనా..?

కూల్చివేసిన అక్రమ కట్టడాల్లో యధేచ్ఛగా పనులు.. తాజా ఫోటో..





-2లో

బహుదూర్‌పల్లిలో అక్టోబర్ 17న లోకల్‌బాడీ ఆదేశాలతో మున్సిపల్ కూల్చివేతలు..ఫైల్‌ఫోటో..

# ఢిల్లీలో రేవంత్ రెడ్డి సహా తెలంగాణ కాంగ్రెస్ నేతల కీలక సమావేశం



- కేసీ వేణుగోపాల్ నివాసంలో సమావేశమైన ముఖ్య నేతలు
- కేసీ వేణుగోపాల్‌తో వివిధ అంశాలపై చర్చించిన నేతలు
- ఫిబ్రవరిలో రాహుల్ గాంధీ సభ ఉంటుందని టీపీసీసీ చీఫ్ వెల్లడి

-3 లో


# ఈ నెలాఖరులోపు నామినేటేడ్, కార్పొరేషన్ల చైర్మన్ల భర్తీ

హైదరాబాద్ పెన్ పవర్: పెండింగ్‌లో ఉన్న నామినేటేడ్, కార్పొరేషన్ల చైర్మన్ పోస్టుల భర్తీపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక ప్రకటన చేశారు. జనవరి చివరిలోపు నామినేటేడ్, కార్పొరేషన్ల చైర్మన్ల భర్తీ చేస్తామని తెలిపారు. 2025, జనవరి 15వ తేదీన ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో తెలంగాణ

-3 లో



# బీఆర్ఎస్ నేతల అక్రమ నిర్మాణాలకు..! కమిషనర్- తహశీల్దార్ అండ..?


By Regd. Post with Acknowledgement Due

HYDERABAD METROPOLITAN DEVELOPMENT AUTHORITY
Swarnajayanthi Complex, Ameerpet,
Hyderabad -500038.

Date:06.02.2024

Lr.No.News Arcticle/Dundigal//PLG/MEDHMDA/2024

To,
The Additional Collector (ULBs),
Integrated District Office Complex,
Antaipally Village,
Shamirpet Mandal,
Medchal- Malkajgiri Dist
Telangana-500078.

Sir,

Sub: HMDA – Planning – Medchal – News Article published in Pen Power with a title" Prajaprathinidulaku.. Yenni Prayojanalu- Unauthorized constructions of sheds in Govt. land in Sy.No.77,78 &131 etc of Dundigal Municipality Limits– Request to instruct the concerned to take necessary action and report compliance - Reg.

Ref: 1. Lr.No.1803/Policy /PLG/HMDA/2020, dt.19.03.2020
2. News Article published in Pen Power dt: 25.01.2024.

******

Vide reference to the subject and reference 2nd cited, News item published in Pen Power with a title "Prajaprathinidulaku.. Yenni Prayojanalu" regarding Unauthorized construction of sheds in Govt. land in Sy.No.77,78 &131 etc of Dundigal Municipality Limits, Medchal-Malkajgiri Dist.

In this regard, you are requested to give necessary instructions to the concerned to verify the news article and take necessary action on the unauthorized construction of sheds if any taken up in Government land in Sy.No.77,78 &131 etc of Dundigal and also instruct them to report compliance within 7 days from the date of receipt of this letter to this office so as to take further necessary action.

Encl: News Article published in Pen Power dt: 25.01.2024


Yours faithfully
Sd/-
For Metropolitan Commissioner

Copy to:
1. The Commissioner, Dundigal Municipality , Medchal- Malkajgiri Dist. Pincode-500043.
2. The Tahsildar, Dundigal- Gandimaisamma, Medchal- Malkajgiri Dist. Pincode-500043.

//t.c.f.b//

DAO-II (BR), HMDA

హెచ్ఎండిఏ- లోకల్‌బాడీస్ చర్యలకు ఆదేశించిన లెటర్..


DUNDIGAL MUNICIPALITY – MEDCHAL-MALKAJGIRI DISTRICT
Office of the Municipal Commissioner,
Dundigal Municipality,
Dundigal-Gandimysamma Mandal,
Medchal-Malkajgiri District.

To
The Tahsildar,
Dundigal-Gandimaisamma Mandal,
Medchal-Malkajgiri District,
HYDERABAD – 500 043.

Sir,

Lr No.103/DM/TPS/MMD/2024, dated 05-10-2024

Sub: Dundigal Municipality – Town Planning Section – Seeking clarification of plots over Survey numbers for according building permissions – Regarding.

<><><>


With reference to the subject cited it is to inform you that four building permission applications are submitted by various owners for obtaining building permissions for their Plots bearing Nos. 103/A/Part (Western side portion); 103/Part (Eastern side portion); 103/A/Part (Eastern side portion) and 103/Part (Western side portion) covering under Survey Numbers: 128/A/B (two files) and 128/B (two files) situated at Bahadurpally Village, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District.

In view of the above, you are requested to confirm whether Plots bearing Nos. 103/A/Part (Western side portion); 103/Part (Eastern side portion); 103/A/Part (Eastern side portion) and 103/Part (Western side portion) falls under Survey Numbers: 128/A/B and 128/B or in the adjacent Government lands covering under Survey No. 131 so as to take a decision for according building permission over the said building applications. filed under TG-bPASS Act and also to curb the illegal constructions over the said survey numbers.

This matter is to be treated as TOP PRIORITY and early compliance is highly solicited to curb the unauthorised constructions and to clear the pending building permissions over the said survey numbers.

Yours faithfully,
COMMISSIONER
Dundigal Municipality

అక్రమ నిర్మాణాలను మరిచి.. ప్రభుత్వ స్థలమా కాదా అని.. కమిషనర్ తహశీల్దార్‌కి రాసిన ఉత్తరం..


GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

From
Sri. S.A. Mateen,
Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal,
Medchal-Malkajgiri District.

To
The Commissioner
Dundigal Muncipality

Lr.No. B/1089/2024 dt:30.10.2024

Sub: Lands - Correction of Records - Medchal-Malkajgiri District - Gandimaisamma-Dundigal Mandal - Bahadurpally Village - Sy. No 128 & 131 - Request for clarification on plot no.103/A/Part in Sy No.128/A/B - Report Submitted - Reg.

Ref:- 1. Commissioner, Dundigal Mucipality Lr No.103/DM/TPS/MMD/2024, Dated:05.10.2024.
2. Joint Report of the Mandal Girdawar and Mandal Surveyor, Gandimaisamma Dundigal Mandal dated:28.10.2024

******

I invite kind attention to the subject and reference cited, wherein the Muncipal Commissioner, Dundigal Muncipality has requested that four building permission applications are submitted by various owners for obtaining building permissions for their Plots bearing Nos. 103/A/Part (Western side portion): 103/Part (Eastern side portion): 103/A/Part (Eastern side portion) and 103/Part (Western side portion) covering under Survey Numbers: 128/A/B (two files) and 128/8 (two files) situated at Bahadurpally Vilage, Gandimaisamma Dundigal Mandal and confirm whether Plots falls under Survey Numbers: 128/A/B and 128/B or in the adjacent Government lands Survey No. 131 so as to take a decision for according building permission over the said building applications. filed under TG-BPASS Act and also to curb the illegal constructions over the said survey numbers.

In this regard it is submitted that the Mandal Girdawar and Mandal Surveyor of this office jointly submitted a report stating that as per ground possession w.r.t., subject Plot No.103/A/Part East Portion & 103/Part west Side Portion, are not effected or comes under Government land and further, 103/Part East Side Portion to an extent 100 Sq Yrds in which 1 Piller is effected comes under Sy.No.131, which is classified as Lavni Patta (Government Land) and 103/A/ West Side Portion to an extent 6 Sy Yrds is effected & comes under Sy.No.131, which is classified as Lavni Patta (Government Land).

This is submitted for kind information

Yours Faithfully
Tahsildar,
Gandimaisamma Dundigal Mandal.

సర్వే చేసిన తహశీల్దార్ మున్సిపల్ కమిషనర్‌కి రాసిన ప్రత్యుత్తరం.. కేవలం సమాచారం మాత్రమేనని వెల్లడి..



-

**కూల్చివేసిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల అక్రమ కట్టడాలు మళ్ళీ ఎందుకు నిర్మించారో, ఏ అధికారుల ప్రమేయం ఉందో "హెచ్ఎండిఏ- లోకల్‌బాడీ" అధికారులు తేల్చాలి.. అక్రమ కట్టడాలకి అనుమతులు లేవని తెలిసిన..! దుండిగల్ కమిషనర్ సత్యనారాయణ, ప్రత్యేక శ్రద్ధ వహించి తహశీల్దార్‌కి లేక రాయడం అంటే కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నారా..? తహశీల్దార్ జారీచేసిన ప్రత్యుత్తరంలో కేవలం సమాచారం మాత్రమేనని స్పష్టతను ఇచ్చారు.. అంటే రెవెన్యూ 'ఎన్‌వోసి' కాదనే కదా అర్థం..! మున్సిపల్ అధికారులకు అక్రమం అని తెలిసినా ఎందుకు సహకరించడం.. ఉన్నతాధికారులు పలు కోణాల్లో విచారణ జరిపి సహకరించిన రెవెన్యూ, మున్సిపల్ అధికారులపై చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు..**

మొదటి పేజి తరువాయి

దుండిగల్ రెవెన్యూ, దుండిగల్ మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలను సక్రమం చేయడం కోసమే విధులు నిర్వర్తిస్తున్నారా..? అనే విధంగా వ్యవహరిస్తున్నారు.. ప్రభుత్వ భూమి ఆక్రమణతో అక్రమకట్టడాల్లో ఒకరు..! అనుమతుల్లేని అక్రమ నిర్మాణాలకు మరొకరు.. ఇద్దరు బీఆర్ఎస్ నేతల అక్రమ కట్టడాలపై, అటు రెవెన్యూ, ఇటు మున్సిపల్ అధికారులు హద్దుమీరి సహకరిస్తున్నారు.. ఈ వ్యవహారంలో "హెచ్ఎండిఏ-లోకల్‌బాడీస్" ఉన్నతాధికారుల ఆదేశాలను సైతం ధిక్కరించి ప్రోత్సహిస్తున్నారు.. ప్రభుత్వ స్థలం ఆక్రమణతో నిర్మించే అనుమతుల్లేని అక్రమ కట్టడాలపై..! మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ, దుండిగల్ తహశీల్దార్ మతీన్‌కి లేఖరాసి తెలుసుకోవాల్సిన అవసరం అంత ప్రత్యేకత ఏముంది..? రెవెన్యూ ఎన్‌వోసి తీసుకోకుండా ప్రభుత్వ స్థలం కలుపుకుని కబ్జాచేసి నిర్మాణాలు చేపడుతుంటే ముగ్గురు తహశీల్దార్‌ల నుండి సైలెంట్‌గా ఉండటానికి కారణం..? బీఆర్ఎస్ నేతల కబ్జాలకు, అక్రమ నిర్మాణాలపై చర్యలకు మినహాయింపు ఉందా..? చట్టాలను అమలు చేయాల్సిన అధికారులు..! కాసుల కక్కుర్తితో ఇలా ధిక్కరిస్తున్నారా..? వార్తలు వచ్చినా..! స్థానికులు ఫిర్యాదు చేసినా జిల్లా కలెక్టర్ పట్టించుకోక పోవడానికి కారణం..? రెవెన్యూ భూముల ఆక్రమణ..!హో అక్రమ నిర్మాణాలతో మున్సిపల్ ఖజానాకి గండి..! జిల్లా రెవెన్యూ, అండ్, లోకల్‌బాడీస్ అదనపు కలెక్టర్ ఉన్నారా లేరా..? అలంకార ప్రాయంగా మేడ్చల్ జిల్లా అధికారుల విధులు..

## అనుమతులు లేకపోతే ఏంటి..? అధికారుల అండ ఉందిగా..!

మున్సిపల్, హెచ్ఎండిఏ నిర్మాణ అనుమతులు లేకపోయినా..! సంబంధిత అధికారుల అండా దండా మాత్రం దండిగానే ఉందని స్పష్టమవుతుంది.. యధావిధిగా పనులు పూర్తి చేస్తున్నారు.. బహదూర్‌పల్లిలో బీఆర్ఎస్ కౌన్సిలర్‌కి చెందిన సర్వే నెం.77, 78 పట్టా భూమిలో భారీ షెడ్డు నిర్మాణాన్ని దుండిగల్ మున్సిపల్ అధికారులు గత జూలై 3న కూల్చివేశారు.. కూల్చివేసిన సదరు అక్రమ షెడ్డును బీఆర్ఎస్ కౌన్సిలర్ ఓ కాంగ్రెస్ పార్టీకి చెందిన, చోటానేత సహకారంతో..! అక్రమ షెడ్డును మళ్ళీ నిర్మించారని పత్రికల్లో వచ్చినా, ఫిర్యాదు చేసినా..! దుండిగల్ కమిషనర్ సత్యనారాయణ, టౌన్‌ప్లానింగ్ అధికారి సంజునా సౌజన్యంతో షెడ్డు పూర్తి చేశారు.. హెచ్ఎండిఏ, లోకల్‌బాడీ ఆదేశాలతో కూల్చివేసిన షెడ్డు మళ్ళీ ఎలా నిర్మించారు.. ఉన్నతాధికారుల ఆదేశాలు బుట్టదాఖలేనా..?



ప్రభుత్వ స్థలం ఆక్రమణతో అక్రమ నిర్మాణాల్లో లోపల పనులు పూర్తి చేసిన దృశ్యాలు..

## రెవెన్యూ 'ఎన్‌వోసి' లేదు..! మున్సిపల్ అనుమతులు లేవు..!

దుండిగల్ మండలం బహదూర్‌పల్లి సర్వే నెం. 128 పట్టాభూమితో..!సర్వే నెం. 131 ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మిస్తున్న..! బీఆర్ఎస్ ప్రజాప్రతినిధి మూడు అక్రమ భవన నిర్మాణాలకు.. రెవెన్యూ నుండి 'ఎన్‌వోసి' లేదు.. మున్సిపల్ అధికారుల నుండి నిర్మాణ అనుమతులు లేవు..! ప్రభుత్వ భూమికి, పట్టా భూమికి సరిహద్దు ఉన్నట్లయితే రెవెన్యూ ఎన్‌వోసి తప్పనిసరి..!కానీ కబ్జా చేసేది బీఆర్ఎస్ కౌన్సిలర్‌దీ అయినందున సంబంధిత అధికారులు సహకరిస్తున్నారని స్థానికుల ఫిర్యాదు.. 2024 ఫిబ్రవరి 6న హెచ్ఎండిఏ, లోకల్‌బాడీస్ ఆదేశాలతో..! గత అక్టోబర్ 17న రెవెన్యూ, మున్సిపల్ సంయుక్తంగా కూల్చివేశారు.. అయినప్పటికీ మళ్ళీ యధావిధిగా పనులు చేస్తున్నారని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా మామూళ్ళ మత్తులో చర్యలకు దూరంగా ఉంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు..

## "హెచ్ఎండిఏ-లోకల్‌బాడీస్" ఆదేశాలు బేఖాతర్..

దుండిగల్ గండిమైసమ్మ మండలం రెవెన్యూ అధికారులు..! దుండిగల్ మున్సిపల్ అధికారులు..! హెచ్ఎండిఏ, లోకల్‌బాడీస్ ఆదేశాలను బేఖాతర్ చేస్తున్నారు.. అదేంటో చూద్దాం..! బహదూర్‌పల్లికి చెందిన ఇద్దరు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు చెందిన అక్రమ కట్టడాలపై 2024 జనవరి 25న "పెన్ పవర్" దినపత్రికలో "ప్రజాప్రతినిధులకు..! ఎన్నిప్రయోజనాలో"..! అన్న శీరకతో వార్తను ప్రచురించడంతో.. స్పందించిన హెచ్ఎండిఏ కమిషనర్, మేడ్చల్ జిల్లా లోకల్‌బాడీస్‌కి విచారణ జరిపి, చర్యలు తీసుకుని, 7 రోజుల్లో నివేదిక అందజేయాలని 2024 ఫిబ్రవరి 6న లేఖను పంపించింది.. దీంతో దుండిగల్ రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, ఒక అక్రమ షెడ్డు, మూడు అక్రమ నిర్మాణాలుగా గుర్తించారు.. 2024 జూలై 3న అనుమతుల్లేని బీఆర్ఎస్ కౌన్సిలర్ అక్రమ షెడ్డును మొక్కుబడి చర్యలతో పాక్షిక కూల్చివేతలతో మమః అనిపించారు.. మరో బీఆర్ఎస్ నేతకి చెందిన అక్రమ నిర్మాణాలను..! సర్వే నెం.128 పట్టా భూమితో..! సర్వే నెం.131 ప్రభుత్వ స్థలం ఆక్రమించి..! ఇటు రెవెన్యూ ఎన్‌వోసి లేదు..! అటు మున్సిపల్ అనుమతుల్లేని, మూడు అక్రమ కట్టడాలపై 2024 అక్టోబర్ 17న రెవెన్యూ, మున్సిపల్ అధికారుల సమన్వయంతో కూల్చివేతలు చేపట్టారు..

# ప్రపంచం నివ్వెరపోతుంది: మంటల్లో ఆ ఇల్లు తప్ప.. అన్నీ బూడిదే.. ఈ అద్భుతం దేవుడి మహిమేనా..?




**హైదరాబాద్ పెన్ పవర్:**అసలు ఇది ఎలా సాధ్యం అయ్యింది.. అలా ఎలా జరిగింది.. ఇది దేవుడి మహిమ కాకపోతే ఇంకేంటి మరీ.. ఇదే ఇప్పుడు ప్రపంచం వ్యాప్తంగా చర్చనీయాంశం.. అమెరికా దేశం కాలిఫోర్నియాలో కార్చిచ్చు.. భీకర మంటలు వేలాది ఇళ్లను కాల్చి బూడిద చేశాయి. 2025, జనవరి 15వ తేదీ వరకు 15 వేల ఇళ్లు బూడిదగా మారాయి.. ఈ 15 వేల ఇళ్లల్లో ఒకే ఒక్క ఇల్లు మాత్రం చెక్కుబెదరలేదు.. మంటలకు ముందు ఎలా ఉందో.. మంటల తర్వాత కూడా అలాగే ఉంది.. ఇది ఎలా సాధ్యం అయ్యింది అనేది ఇప్పుడు ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తుంది. పూర్తి వివరాల్లోకి వెళితే..
అది కాలిఫోర్నియా రాష్ట్రంలోని లాస్ ఫ్లోర్స్ డా అనే ప్రాంతం. పెద్ద గేటెడ్ కమ్యూనిటీ అది. కార్చిచ్చుకు ఈ కాలనీ మొత్తం సర్వనాశనం అయ్యింది. ఒకే ఒక్క ఇల్లు మాత్రం చెక్కుచెదరలేదు. ఈ విషయాన్ని ఆ ఇంటి యజమాని వీడియో తీసి.. సోషల్ మీడియాలో పోస్ట్ చేయటంతో వైరల్ అయ్యింది.

కాలిఫోర్నియాలోని మంటలకు లాస్ ఫ్లోర్స్ డా కాలనీలోని అన్ని ఇళ్లు కాలిపోయాయి. అతని ఇంటికి ముందు, వెనక, పక్కన ఉన్న ఇళ్లు మంటలకు బూడిద అయ్యాయి. అంతెందుకు ఈ కాలనీ మొత్తం స్మశానంగా మారింది. వీధిలోని ఏ ఒక్క ఇంటిని మంటలు వదల్లేదు. అలాంటి ఆ ఇంటికి మాత్రం ఏమీ కాలేదు. ఆ ఇల్లు నిర్మాణం కూడా చెక్కలతో చేసిందే.. ఇంకా పని జరుగుతుంది. ఇంట్లో పెయింట్ డబ్బాలు ఉన్నాయి.. పెద్ద ఎత్తున చెక్క ఉంది. అయినా ఆ ఇంటిని మంటలు ఏమీ చేయలేదు. దీనిపై ఆ ఇంటి యజమాని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇది దేవుడి మహిమ అంటున్నాడు.. ఆయన అనటం కాదు.. వీడియో చూసిన తర్వాత ప్రపంచం మొత్తం అంటోంది.
కాలనీ మొత్తాన్ని మంటలు మాయం చేస్తే.. ఆ ఇల్లు అంత నిక్షేపంగా ఎలా ఉంది.. ఇది దేవుడి లీల.. దేవుడి దయ.. దేవుడి మహిమ అంటూ నెటిజన్లు విపరీతంగా స్పందిస్తున్నారు. ఈ వీడియో చూస్తే మీరు అలాగే అనొచ్చు.. ఎందుకంటే అంత ఆశ్చర్యంగా.. అవాక్కయేలా ఉంది ఈ ఘటన. కాలనీ మొత్తాన్ని.. ఆ ఇంటి చుట్టూ ఉన్న అన్ని ఇళ్లను నాశనం చేసిన మంటలు.. ఆ ఇంటిని ఎందుకు వదిలేశాయ్.. ఇదే ఇప్పుడు పెద్ద చర్చనీయాంశం అయ్యింది.

# సారీ.. మాదే తప్పు: భారత్‌కు క్షమాపణలు చెప్పిన మెటా సంస్థ



**హైదరాబాద్ పెన్ పవర్:** 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీఏ ఓటమి పాలైందని మెటా అధినేత మార్క్ జుకర్ బర్గ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. దీంతో మెటా దిద్దుబాటు చర్యలకు దిగింది. ఈ మేరకు మెటా ఇండియా విభాగం మార్క్ జుకర్ బర్గ్ చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పింది. ఇది అనుకోకుండా జరిగిన పొరపాటు అని తప్పును అంగీకరించింది. "కొవిడ్, ద్రవోల్బణం వంటి అనేక సవాళ్లతో 2024లో వివిధ దేశాల్లో జరిగిన ఎన్నికలలో అధికార పార్టీలు తిరిగి ఎన్నిక కాలేదని మార్క్ జుకర్‌బర్గ్ చేసిన వ్యాఖ్యలు ఇతర దేశాలకు వర్తిస్తాయి.
కానీ భారత్ విషయంలో ఈ వ్యాఖ్యలు సరికాదు. ఇది అనుకోకుండా జరిగిన తప్పిదం. దీనికి మేము క్షమాపణలు చెపుతున్నాం" అని మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్ శివనాథ్ తుక్రాల్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. శివనాథ్ తుక్రాల్ క్షమాపణలు చెప్పడంపై బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే స్పందించారు. ఈ మేరకు తుక్రాల్ పోస్ట్‌ను రీ-ట్వీట్ చేస్తూ.. మెటా అధికారి క్షమాపణ చెప్పడం దేశ పౌరుల విజయం అని పేర్కొన్నారు. భారత పార్లమెంటు, ఎన్డీఏ ప్రభుత్వానికి 1.4 బిలియన్ల ప్రజల ఆశీస్సులు, విశ్వాసం ఉందని అన్నారు.

### మార్గ్ జుకర్ బర్గ్ ఏమన్నారంటే..?

ఇటీవల జో రోగన్ పోడ్‌కాస్ట్ షోలో మెటా సంస్థ అధినేత మార్క్ జుకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024లో ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో జరిగిన ఎన్నికల గురించి మాట్లాడారు. 2024ను ఎన్నికల సంవత్సరంగా అభివర్ణించిన జుకర్ బర్గ్.. 2024లో భారత్ తో సహా వివిధ దేశాల్లో అధికారంలో ఉన్న పార్టీలు ఎన్నికల్లో ఓటమి పాలయ్యాయని అన్నారు. కొవిడ్ వైరస్, ద్రవ్యోల్బణం ఆయా ప్రభుత్వాల పట్ల ప్రజల్లో విశ్వాసం క్షీణించడానికి దోహదం చేసిందని జుకర్ బర్గ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

భారత్ ఎన్నికలపై మార్క్ జుకర్ బర్గ్ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి. దీంతో మెటా చీఫ్ మార్క్ జుకర్ బర్గ్ చేసిన వ్యాఖ్యలపై కమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పార్లమెంటరీ ప్యానెల్ సమన్లు జారీ చేసింది. ఈ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని పార్లమెంటరీ ప్యానెల్ ఆదేశించింది. పార్లమెంటరీ కమిటీ నోటీసులు ఇవ్వడం.. వివాదం ముదురుతుండటంతో మెటా దిగిచ్చొంది. సంస్థ చీఫ్ చేసిన వ్యాఖ్యలకు మెటా ఇండియా విభాగం క్షమాపణలు చెప్పింది.

## ఢిల్లీలో రేవంత్ రెడ్డి సహా తెలంగాణ కాంగ్రెస్ నేతల కీలక సమావేశం

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఇతర నేతలు ఢిల్లీలో సమావేశమయ్యారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో తెలంగాణ ముఖ్య నేతల కీలక సమావేశం జరిగింది. సీఎం, డిప్యూటీ సీఎంతో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ తదితరులు హాజరయ్యారు.దాదాపు గంటన్నర పాటు వీరు సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి వివిధ అంశాలపై వారు కేసీ వేణుగోపాల్‌తో చర్చించారు. మంత్రివర్గ విస్తరణ సహా ఇతర అంశాలపై వారు చర్చించారని తెలుస్తోంది.ఫిబ్రవరిలో తెలంగాణలో రాహుల్ గాంధీ సభ ఉంటుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. కేసీ వేణుగోపాల్‌తో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీ సభ సూర్యాపేట లేదా ఖమ్మంలో ఉండే అవకాశం ఉందన్నారు. జనవరి చివరి నాటికి నామినేటెడ్, కార్పోరేషన్ చైర్మన్ల పోస్టులను భర్తీ చేస్తామన్నారు. మంత్రి వర్గ విస్తరణపై సీఎం, పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. పీసీసీ కార్యవర్గ కూర్పుపై చర్చించినట్లు చెప్పారు. ప్రజల్లో ఉండేవారికే డీసీసీ అధ్యక్ష పదవులు ఇస్తామని తెలిపారు.

## ఈ నెలాఖరులోపు నామినేటెడ్, కార్పొరేషన్ల చైర్మన్ల భర్తీ

- మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ భేటీకి మహేష్ గౌడ్ హాజరయ్యారు. తెలంగాణ కాంగ్రెస్ ఏడాది పాలనతో పాటు.. నామినేటెడ్, కార్పొరేషన్ చైర్మన్ల భర్తీ, మంత్రి వర్గ విస్తరణ, లోకల్ బాడీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ భేటీ అనంతరం మహేష్ గౌడ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఫిబ్రవరి తొలి లేదా రెండో వారంలో తెలంగాణలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభ ఉంటుందని తెలిపారు. సూర్యపేట లేదా ఖమ్మంలో రాహుల్ గాంధీ సభ ఉంటుందని పేర్కొన్నారు. అలాగే.. గత కొంత కాలంగా పెండింగ్ లో కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ఇవాళ జరిగిన సమావేశంలో పీసీసీ కార్యవర్గ కూర్పుపై చర్చించామని తెలిపారు. ప్రజల్లో ఉన్న నేతలకే డీసీసీ పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని దిశానిర్ధేశం చేశారని మహేష్ గౌడ్ తెలిపారు.

## విద్యార్థులకు బిగ్ అలర్ట్: 8 ప్రవేశ పరీక్షల తేదీలు ఖరారు

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో వివిధ ప్రవేశ పరీక్షల తేదీలు ఖరారు అయ్యాయి. ఈ మేరకు 8 ప్రవేశ పరీక్షల షెడ్యూల్ ను తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ 2025, జనవరి 15వ తేదీన విడుదల చేసింది. తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందులో ఏ పరీక్ష ఏ రోజు నిర్వహించనున్నారనే పూర్తి వివరాలు వెల్లడించారు. అలాగే.. ఏ పరీక్షను ఏ యూనివర్శిటీ నిర్వహిస్తోందో కూడా తెలిపారు. లా సె ట్, టీజీ ఈసెట్ పరీక్షలను ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్శిటీ నిర్వహించనుంది. పీజీఈసెట్, ఈఏపీసెట్ ఎగ్జామ్ లను జేఎన్టీయూ కండక్ట్ చేయనుంది. అన్ని పరీక్షలు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) విధానంలో జరగనున్నాయని పేర్కొన్నారు.


ALSO READ | Railway Jobs: 642 రైల్వే ఉద్యోగాలు.. జనవరి 18 నుండి దరఖాస్తులు

## హైదరాబాద్ లో దారుణం.. కూతురిని ప్రేమిస్తున్నాడని తండ్రి ఏకంగా పెట్రోల్ తో దాడి..




**హైదరాబాద్ పెన్ పవర్:**అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. తమ కూతురిని ప్రేమిస్తున్నాడన్న కోపంతో ప్రదీప్ అనే వ్యక్తి ఇంటిపై పెట్రోల్ తో దాడికి పాల్పడ్డారు. ఆ సమయంలో ప్రదీప్ ఇంట్లో లేకపోవడంతో అతని తల్లిదండ్రులుప్రకాష్,హేమలత లపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. అదే సమయంలో అక్కడే ఉన్న నాలుగేళ్ల చిన్నారి చాందినిపై పెట్రోల్ పడడంతో కాలి స్వల్పంగా గాయాలయ్యాయి. పెట్రోల్ దాడిలో 50% గాయపడిన ప్రకాష్ ను హుటాహుటిన గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పాక్షికంగా కాలిన గాయాలతో హేమలత బయటపడగా చిన్నారి సైతం కాలిన గాయాలతో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. నిన్న రాత్రి 8 గంటల సమయంలో ప్రదీప్ ఇంటికి వచ్చిన నందకుమార్,లక్ష్మీ, మరికొందరు యువకులు వారి వెంట తెచ్చిన పెట్రోల్ బాటిల్ ను ఇంట్లో వారిపై చల్లి నిప్పంటించారు.
ఈ ఘటన జరిగిన సమయంలో ప్రదీప్ ఇంట్లో లేకపోవడంతో అతని కుటుంబ సభ్యులపై పెట్రోల్ పోసి అఘాయిత్యానికి పాల్పడ్డారు. ఎంటమాలజీ విభాగంలో పని చేస్తున్న ప్రదీప్ నందకుమార్ లక్ష్మి ల కుమార్తె ను ప్రేమ పేరుతో వేధిస్తున్నాడన్న కోపంతో అతనిపై దాడి చేయాలని భావించి వారి కుటుంబ సభ్యులపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఈ ఘటనకు ప్రేమ వ్యవహారమే కారణంగా పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న అల్వాల్ పోలీసులు అన్ని కోణాలలో దర్యాప్తు ప్రారంభించారు. ఓ అనుమానితుడిని అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు.

## లిఫ్ట్ అడిగిన వ్యక్తిని ఢీ కొని ద్విచక్ర వాహనదారుడు మృతి.



**హైదరాబాద్ పెన్ పవర్:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో పండుగ పూట విషాద ఘటన చోటుచేసుకుంది. పట్టణంలోని ఏనే వద్ద రాత్రి వేళ లిఫ్ట్ అడుగుతున్న ఓ వ్యక్తిని ద్విచక్ర వాహనదారుడు ఢీకొని మృతి చెందిన ఘటన మంగళవారం రాత్రి సమయంలో చోటును చేసుకుంది. అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన సంపత్ అనే వ్యక్తి తన స్వగ్రామం నుంచి హుస్నాబాద్ కి వెళ్తు ఒడగా మార్గ మధ్యంలో ఓ వ్యక్తి లిఫ్ట్ అడిగాడు. దీంతో బైక్ ని ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ కంట్రోల్ కాకపోవడంతో లిఫ్ట్ అడిగిన వ్యక్థని ఢీ కిట్టింది. దీంతో సంపత్ క్రిందపడి అక్కడిక్కడే మృతి చెందాడు. స్థానికులు గమనించి ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలం వద్ద ఉన్న సిసి కెమెరాలను పరిశీలించగా ఈ విషయం బయటపడింది. సంక్రాంతి పండగ వేళ ఇలాంటి సంఘటన జరగడంతో సంపత్ కుటుంబం తీవ్ర శోక సంద్రంలో మునిగిపోయింది.

# చైనా మాంజా.. సాఫ్ట్ వేర్ ఉద్యోగి గొంతు కోసుకుపోయింది..!

**హైదరాబాద్ పెన్ పవర్:**గాలి పటాల పండుగ ఏమోకానీ.. చైనా మాంజా దారం ప్రాణాలు తీస్తోంది. గాల్లోకి ఎగిరిన గాలి పటాలు.. కిందకు దిగిన తర్వాత.. వాటికి ఉన్న చైనా దారాలు జనం గొంతులు కోస్తున్నాయి. నిన్నటికి నిన్న ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్ ప్రాణాల మీదకు తెచ్చిన చైనా మాంజా.. ఇప్పుడు ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగి గొంతును కోశాయి. పూర్తి వివరాల్లోకి వెళితే..హైదరాబాద్ సిటీలో కుషాయిగూడ నాగార్జున కాలనీకి చెందిన 29 ఏళ్ల సాయి వర్ధన్ సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. ఇంటి నుంచి బైక్ పై ఆఫీసుకు బయలుదేరిన సాయివర్ధన్.. ఉప్పల్ మెట్రోస్టేషన్ దగ్గరకు రాగానే తన మెడకు చైనా మాంజా తగిలింది. బైక్ పై వెళుతుండటంతో.. మాంజా దెబ్బకు గొంతు కోసుకుపోయింది. ఆ వెంటనే కింద పడిపోయాడు. స్థానికులు వెంటనే గమనించి.. దగ్గరలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స చేసిన డాక్టర్లు.. గొంతుకు కుట్లు వేశారు. పెద్ద




ప్రమాదం తప్పిందని చెబుతున్నారు డాక్టర్లు. ఇంకొంచెం బలంగా మాంజా తగిలినా ప్రాణాలకే ముప్పు ఉండేదని స్పష్టం చేశారు డాక్టర్లు.
చైనా మాంజా అమ్మకాలపై నిషేదం ఉన్నా.. అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.. కొనుగోళ్లు తగ్గటం లేదు అనటానికి ఈ ఘటనే నిదర్శనం. ఇప్పటికే వందల సంఖ్యలో పోలీసులు కేసులు నమోదు చేసినా.. ప్రతిఏటా ఈ చైనా మాంజా పీడ మాత్రం పోవటం లేదు. చైనా మాంజా అమ్మకాలు సాగించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటేకానీ ఇలాంటి ప్రమాదాలకు ఫుల్ స్టాప్ పెట్టలేం..

# నెలాఖరు వరకే కింగ్ ఫిషర్ బీర్లు.. ఆ తర్వాత మందుప్రియులకు దబిడి దిబిడే

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ మందు ప్రియులకు షాక్.. లిక్కర్ ట్యాక్స్ పేయర్స్.. బీరు బాబులు ఎంతో ఇష్టంగా తాగే కింగ్ ఫిషర్ బీర్లకు కౌంట్ డౌన్ మొదలైంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న స్టాక్.. ఇప్పటికే అమ్మకాల డేటా ఆధారంగా.. కేవలం 10 రోజులు మాత్రమే వస్తాయంట.. అంటే జనవరి 31వ తేదీ నాటికి కింగ్ ఫిషర్ బీర్ల స్టాక్ మొత్తం అయిపోయింది. ఈ లెక్కన 2025, ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి కింగ్ ఫిషర్ బీర్లు వైన్ షాపుల్లో.. బార్లలో.. పబ్స్ లో అందుబాటులో ఉండవు. కింగ్ ఫిషర్ బీర్లు సరఫరాను నిలిపివేస్తున్నట్లు 10 రోజుల క్రితమే ఆ కంపెనీ ప్రకటించింది. ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు రాకపోవటం, ధరలు పెంచాలన్న కంపెనీ నిర్ణయానికి.. తెలంగాణ ప్రభుత్వం అంగీకరించకపోవటంతో.. కింగ్ ఫిషర్ బీర్లుసరఫరాను నిలిపివేసింది ప్రభుత్వం. దీంతో ఉన్న స్టాక్ తోనే ఇప్పుడు నెట్టుకొస్తున్నారు వైన్ షాప్ ఓనర్లు. ఈ స్టాక్ కూడా మరో 10




రోజుల్లో కంప్లీట్ అవుతుంది. సో.. కింగ్ ఫిషర్ బీర్లు మాత్రమే తాగుతాం.. అది లేకపోతే కష్టం అనుకునే మందు ప్రియులు.. ముందుగానే స్టాక్ పెట్టుకోండి.. ఆ తర్వాత వైన్, బార్ల దగ్గర నో స్టాక్ బోర్డులు ఉంటే మాత్రం మీ తప్పు..
కింగ్ ఫిషర్ బీర్ల సరఫరాపై ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఆ కంపెనీతో చర్చలు జరుపుతున్నది. కంపెనీ దిగిరాకపోతే.. కొత్త బ్రాండ్లను రంగంలోకి దించాలనే ఆలోచన చేస్తుంది ప్రభుత్వం. ఎన్ని కొత్త బ్రాండ్లు వచ్చినా.. కింగ్ ఫిషర్ బీర్లు అలవాటు పడిన ప్రాణాలు మాత్రం వాటి కోసం గిలగిలా కొట్టుకుంటున్నాయి. ఈ 10 రోజుల్లో ప్రభుత్వ నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలి.. వెయిట్ అండ్ సీ.. కింగ్ ఫిషర్ బ్రాండ్స్..

## తీర్ధయాత్రలకు వెళ్లిన బస్సులో అగ్నిప్రమాదం.. తెలంగాణ వాసి సజీవ దహనం

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ నుంచి తీర్థయాత్రలకు వెళ్లిన యాత్రికుల బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో నిజామాబాద్ జిల్లా కుభీర్ మండలం పల్సీ గ్రామానికి చెందిన శీలం దురుపతి (60) సజీవ దహనమయ్యారు. వివరాల్లోకి వెళితే.. డిసెంబర్ 1న ముదోల్ నుంచి తీర్థయాత్రల పేరిట 50 మంది ప్రయాణికులు బయలుదేరారు. వీరు టెంపుల్ సిటీ మథురలోని బృందావనాన్ని సందర్శించి ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభ్‌కు వెళ్తుండగా.. మంగళవారం సాయంత్రం పానీ గావ్ సంపర్క్ మార్గ్‌లోని టూరిస్ట్ ఫెసిలిటీ



సెంటర్ వద్ద అగ్ని ప్రమాదం జరిగింది. యాత్రికుల కథనం ప్రకారం.. శీలం దురుపతి (60) అనారోగ్యంతో బస్సులోనే ఉండిపోయారు. మిగతా యాత్రికులు సమీపంలోని తీర్థ స్థల దర్శనానికి వెళ్లగా, ఈ లోగా బస్సు మంటల్లో కాలి పోయింది. దురుపతి పొగ తాగడమే అగ్నిప్రమాదానికి కారణమని అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై ముధోలే ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ.. మధుర కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్‌తో మాట్లాడి యాత్రికులను వీలైనంత త్వరగా తరలించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులకు ఆహారం, వసతి సదుపాయం కల్పించినట్లు తెలిపారు. అగ్ని ప్రమాదంలో యాత్రికుల వస్తువులు కూడా దగ్ధమైనట్లు వెల్లడించారు.

# నారా లోకేశ్, మనోజ్ భేటీలో చర్చకు రాని ఆస్తుల వివాదం




**హైదరాబాద్ పెన్ పవర్:**మంచు కుటుంబ గొడవ హైదరాబాద్ నుంచి తిరుపతికి షిఫ్ట్ అయింది. ఈ ఉదయం మోహన్ బాబు యూనివర్శిటీలోకి వెళ్లేందుకు యత్నించిన మనోజ్ ను పోలీసులు అడ్డుకున్నారు. అయితే మనోజ్ యూనిర్శిటీలోకి రాకుండా ఇప్పటికే మోహన్ బాబు ఇంజక్షన్ ఆర్డర్ తీసుకున్నారు. కోర్టు ఆర్డర్ నేపథ్యంలో యూనివర్శిటీలోకి అనుమతించబోమని పోలీసులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అక్కడ కొంత ఉద్రిక్తత నెలకొంది. అక్కడ జరుగుతున్న వ్యవహారాన్ని మనోజ్ బౌన్సర్లు వీడియో తీశారు. ఆ తర్వాత మోహన్ బాబు యూనివర్శిటీ నుంచి నారావారిపల్లెకు మనోజ్ దంపతులు బయల్దేరారు. నారావారిపల్లెలో నారా లోకేశ్ తో భేటీ అయ్యారు. దాదాపు 45 నిమిషాల పాటు వీరిద్దరూ మాట్లాడుకున్నారు. అయితే ఇద్దరూ చాలా సేపు గడిపినప్పటికీ వీరి మధ్య ఆస్తుల వివాదం చర్చకు రానట్టు సమాచారం. ఇది మంచు కుటుంబ వ్యక్తిగత వివాదం అయిన నేపథ్యంలో ఏ వర్గం వైపు లేకుండా నారా కుటుంబం వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది.

మరోవైపు, యూనివర్శిటీ వద్ద చంద్రబాబుతో మోహన్ బాబు తీసుకున్న ఫొటోలు, లోకేశ్ తో మంచు విష్ణు తీసుకున్న ఫొటోలతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. దీంతో నారా కుటుంబంతో తనకున్న సాన్నిహిత్యాన్ని అందరికీ తెలిపేందుకు లోకేశ్ ను మనోజ్ కలిసినట్టు తెలుస్తోంది.

# ఒకరితో ప్రేమ.. మరొకరితో అక్రమ సంబంధం.. నార్సింగ్ జంట హత్యల కేసులో బిగ్ అప్‌డేట్




**హైదరాబాద్ పెన్ పవర్:**రంగారెడ్డి జిల్లా నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసిన డబుల్ మర్డర్ కేసులో సంచలన విషయాలు బయటపడుతున్నాయి. హత్యకు గురైన యువతి, యువకుడిని పోలీసులు ఇప్పటికే గుర్తించారు. యువకుడిని మధ్యప్రదేశ్‌కి చెందిన అంకిత్ సాకేత్, యువతిని ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బిందు(25)గా గుర్తించారు. తాజాగా బయటపడిన విషయం ఏమిటంటే.. హత్య కాబడిన బిందు ముచ్చటగా ముగ్గురితో ప్రేమాయణం సాగిస్తున్నట్లు తేలింది.

మృతురాలు బిందు.. భర్తతో కలిసి ఎల్బీ నగర్ లో ఉంటుంది. ఈమెకు ముగ్గురు పిల్లలు. భర్తకు తెలియకుండా నానక్ రామ్ గూడకు చెందిన సాకేత్‌తో ప్రేమాయణం సాగిస్తున్న మృతురాలు.. మరో వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకున్నట్లు బయటపడింది. ఈ నెల 8వ తేదీన ఆమె ఇంటి నుంచి వెళ్లిపోగా.. మృతురాలి భర్త తన భార్య కనిపించడం లేదంటూ వనస్థలిపురంలో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు.అదే సమయంలో తన తమ్ముడు కనిపించడంలేదంటూ అంకిత్ సాకేత్ సోదరుడు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దాంతో గచ్చిబౌలి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివాహేతర సంబంధమే వీరి హత్యకు దారితీసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

# సుప్రీంకోర్టులో కేటీఆర్‌కు చుక్కెదురు.. స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఫార్ములా ఈ-రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు చుక్కెదురు కావడంపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. కేటీఆర్‌కు హైకోర్టులో మాత్రమే కాదు... సుప్రీంకోర్టులోనూ ఎదురుదెబ్బ తగిలిందని, దీంతో అటు గోడ దెబ్బ, ఇటు చెంపదెబ్బలా ఆయన పరిస్థితి తయారయిందని ఎద్దేవా చేశారు. తనపై లొట్టపీసు కేసు పెట్టారంటూ కేటీఆర్ మాట్లాడారని, దమ్ముంటే ఇప్పుడు ఆ మాటలు మాట్లాడాలని చురక అంటించారు.

ఈ-కార్ రేసింగ్‌లో నిబంధనలకు విరుద్ధంగా కేటీఆర్ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని కేటీఆర్ ఆరోపిస్తున్నారని, అలా చేయాలనుకుంటే తమ ప్రభుత్వం వచ్చి 13 నెలలు అవుతోందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో రేవంత్ రెడ్డిని అర్ధరాత్రి తలుపులు బద్దలు కొట్టి అరెస్ట్ చేశారని విమర్శించారు.

గవర్నర్ అనుమతితో ఏసీబీ, ఆ తర్వాత ఈడీ ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే లొట్టపీసు కేసు అని మాట్లాడటం సరికాదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు మాట్లాడిన నలుగురే ఇప్పుడూ మాట్లాడుతున్నారని విమర్శించారు. మేడిగడ్డ, ఫోన్ ట్యాపింగ్, గొర్రెలు, చేపల కుంభకోణాలపై దర్యాప్తు జరుగుతోందన్నారు. కోర్టులకు వెళ్లి విచారణ ఆపాలని చూసినా నిజం



నిప్పులాంటిదన్నారు. మీరు చేసిన పొరపాటుతో దేవుడు కూడా మీ పక్షాన లేరన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారికి చట్ట ప్రకారం శిక్ష తప్పదన్నారు.

# మా నియోజకవర్గానికి రావద్దంటూ ఆర్మూర్ ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా పోస్టర్లు..



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆర్మూర్ బీజేపీ పార్టీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి తన నియోజకవర్గం ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. ఇందులోభాగంగా అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు మరచిపోయారని ఎమ్మెల్యే తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఆర్మూర్ కి రావద్దంటూ రాకేష్ రెడ్డికి వ్యతిరేకంగా ఆర్మూర్, నందిపేట మండల కేంద్రాల్లో పోస్టర్లు అంటించి నిరసన తెలియజేస్తున్నారు. ఇక కొందరు స్థానికులు స్పందిస్తూ ఎన్నికల సమయంలో రాకేష్ రెడ్డి రూపాయి వైద్యం, గ్రామానికి 10 ఇళ్ల, యువతకి ఉపాధి అంటూ హామీలు ఇచ్చారని కానీ అధికారంలోకి రాగానే హామీలు మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఏదైనా అవసరం ఉంటే హైదరాబాద్ లోని ఎమ్మెల్యే ఇంటికి రావద్దని చెబుతున్నారని పేదలంటే అంత చులకన భావం ఎందుకంటూ ప్రశ్నిస్తున్నారు.

# ఢిల్లీ సీఎం అతిశీ ఆస్తులు ఎంతంటే..!

**తన ఆస్తుల విలువ రూ. 76,93,347గా పేర్కొన్న అతిశీ**

**కల్కాజీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ఢిల్లీ సీఎం**

**ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు**



**హైదరాబాద్ పెన్ పవర్:**ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దేశ రాజధానిలో రాజకీయాలు వేడెక్కాయి. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. ఆప్ అధినేత కేజ్రీవాల్, ఢిల్లీ సీఎం అతిశీ కూడా నామినేషన్లు వేశారు. అతిశీ కల్కాజీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఆమెకు పోటీగా కాంగ్రెస్ తరపున అల్కా లాంబా, బీజేపీ నేత రమేశ్ బిధూరి ఎన్నికల బరిలోకి దిగారు. తన ఆస్తుల విలువ రూ. 76,93,347గా అతిశీ తన అఫిడవిట్ లో పేర్కొన్నారు. ఐదేళ్లలో తన సంపద 28.66 శాతం పెరిగిందని తెలిపారు. తనకు కేవలం 10 గ్రాముల బంగారం మాత్రమే ఉందని చెప్పారు. తనకు సొంత వాహనాలు లేవని పేర్కొన్నారు. రెండు పరువునష్టం కేసులు పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. అల్కా లాంబా తనకు రూ. 3.41 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నట్టు అఫిడవిట్ లో పేర్కొన్నారు. ఢిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 8న వెలువడనున్నాయి.

## ఎట్టకేలకు తీవ్ర ప్రతిగఘుటనల మధ్య దక్షిణ కొరియా అధ్యక్షుడు అరెస్టు



**హైదరాబాద్ పెన్ పవర్:** అభిశంసనకు గురైన దక్షిణ కొరియాఅధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. తీవ్ర ప్రతిగఘుటనల అనంతరం యోల్‌ను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు ప్రకటించారు. దీంతో దక్షిణ కొరియా చరిత్రలో అరెస్టయిన తొలి అధ్యక్షుడిగా యోల్ నిలిచారు. అంతకుముందు బుధవారం తెల్లవారుజామున సియోల్‌లోని అధ్యక్ష భవనం వద్ద నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. యోల్‌ను అరెస్టు చేసేందుకు 3 వేల మందికిపైగా పోలీసులతో యాంటీ కరెప్షన్ ఇన్వెస్టిగేటర్లు ఆయన అధికార నివాసానికి చేరుకున్నారు. అయితే వారిని అధికార పార్టీకి చెందిన నాయకులు, యోల్ మద్దతుదారులు, వ్యక్తిగత సిబ్బంది,సైన్యం పోలీసులతోపాటు విచారణ అధికారులను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. తీవ్ర ప్రతిఘటనల నడుమ అధ్యక్ష భవనంలోకి ప్రవేశించిన అధికారులు యోల్‌ను అరెస్టు చేశారు. ఓ ఎరుపు రంగు బస్సులో ఆయనను అక్కడి నుంచి తరలించారు. ఆయన్ని ఎక్కడి తీసుకెళ్లారనే విషయాన్ని అధికారులు వెల్లడించలేదు. అయితే యోల్‌ను గవాచియాన్‌లోని కరప్షన్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్(అమో) కార్యాలయానికి తరలించే అవకాశం ఉన్నది. అక్కడ మార్షల్ లా విధింపు కేసులో విచారణ జరుపనున్నారు. అరెస్టు వారెంట్ నేపథ్యంలో 48 గంటలపాటు ఆయన్ని అదుపులో ఉంచుకునే అధికారం సీఐవోకు ఉంటుంది. సెంబర్ 3న దేశంలో ఎమర్జెన్సీ మార్షల్ లా విధించిన విషయం తెలిసిందే. దీంతో ఆయనపై నేషనల్ అసెంబ్లీ 204-85 ఓట్లతో అభిశంసన తీర్మానాన్ని ఆమోదించింది. మార్షల్ లాను ప్రకటించిన కేసులో విచారణకు సహకరించకపోవడంతో ఆయనపై అరెస్టు వారెంటు జారీ అయింది. ఈ నేపథ్యంలో ఆయనను అరెస్టు చేసేందుకు అధికారులు ఈ నెల 3 విఫల యత్నం చేశారు. తెల్లవారుజామునే అధ్యక్ష భవనానికి చేరుకున్న అధికారులను సైన్యంతోపాటు ఆయన వ్యక్తిగత సిబ్బంది అడ్డుకున్నారు. సుమారు ఆరు గంటల పాటు.. అధ్యక్షుడి భద్రతా సిబ్బందితో పోలీసులు వాగ్వాదానికి దిగారు. చివరకు అరెస్టును వాయిదా వేసుకున్నపోలీసులు వెనక్కి మళ్లారు.

## ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నూతన కేంద్ర కార్యాలయం ప్రారంభం

**హైదరాబాద్ పెన్ పవర్:**ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నూతన కేంద్ర కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. 9ం కోట్లా రోడ్డు లో ఆరు అంతస్తుల్లో అత్యాధునిక సౌకర్యాలతో ఈ నూతన కార్యాలయాన్ని నిర్మించారు. కొత్త కార్యాలయాన్ని పార్టీ అగ్రనేత సోనియా గాంధీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రారంభించారు. కొత్త భవనానికి 'ఇందిరా గాంధీ భవన్ ' గా పేరు పెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సహా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాష్ట్రాల చీఫ్‌లు మొత్తం 400 మంది లీడర్లు పాల్గొన్నారు. కాగా, గత ఐదు దశాబ్దాలుగా అక్బర్ రోడ్డు 24వ నెంబర్ బంగ్లాలో ఏఐసీసీ కార్యకలాపాలు కొనసాగాయి. అయితే, ప్రభుత్వ బంగ్లాల్లో పార్టీ కార్యాలయాలు ఉండకూడదన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో అందుకు అనుగుణంగా అన్ని పార్టీలు సొంత భవనాలను నిర్మించుకుంటున్నాయి. ఇక 2008లో దీన్ దయాల్ ఉపాధ్యాయ మార్గ్‌లో కాంగ్రెస్ పార్టీ నూతన భవన నిర్మాణానికి కేంద్రం స్థలం కేటాయించింది.

# ఉత్తర భారతదేశంలో పెరిగిన చలి తీవ్రత

**చలి పెరగడంతో ఆయా ప్రాంతాలను కమ్మేసిన దట్టమైన పొగమంచు**

**దేశ రాజధాని ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రతలు 6 డిగ్రీల సెల్సియస్‌గా నమోదు**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉత్తర భారతదేశంలో చలి తీవ్రత పెరిగింది. దేశ రాజధాని ఢిల్లీ సహా పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, బీహార్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. దీంతో చలి తీవ్రతకు ప్రజలు గజగజ వణికిపోతున్నారు. చలి పెరగడంతో ఆయా ప్రాంతాలను దట్టమైన పొగమంచు కమ్మేసింది. దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం కనిష్ట ఉష్ణోగ్రతలు 6 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. ఉష్ణోగ్రతలు పడిపోవడంతో ఢిల్లీ ? ఎన్సీఆర్ ప్రాంతాల్లో దృశ్యమానత అధ్వానస్థితికి చేరింది. పలు ఏరియాల్లో విజిబిలిటీ జీరోకు పడిపోయింది. రోడ్డుపై ముందు వెళ్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. పొగమంచు కారణంగాఢిల్లీలో విమాన, రైలు సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం ఉదయం 6 గంటలకు విజిబిలిటీ 100 మీటర్లుగా నమోదైంది. దీంతో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌కు రాకపోకలు సాగించే దాదాపు 200కిపైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. కొన్ని విమానాలను రద్దు చేయగా.. మరికొన్నింటిని దారి మళ్లించారు. విమాన సర్వీసులు ఆలస్యం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ఇండిగో, స్పైస్‌జెట్, ఎయిర్ ఇండియా సహా పలు విమాన సంస్థలు తమ ప్రయాణికులకు ముందుగానే పలు సూచనలు చేశారు. పొగమంచు కారణంగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని.. ఫ్లైట్ స్టేటస్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని సూచించాయి. మరోవైపు దట్టమైన పొగమంచు కారణంగా కనీసం 26 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. బుధవారం ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, సాయంత్రం?శం ఉందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఇదిలా ఉండగా.. బుధవారం ఉదయం ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ చాలా పేలవమైన కేటగిరీలో నమోదైంది. 8 గంటల సమయంలో ఢిల్లీలో ఏక్యూఐ లెవల్స్ 332గా నమోదయ్యాయి.

# పూలచింత గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు అధిక సంఖ్యలో జనాభా తరలి రావాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**ఎమ్మిగనూరు పట్టణంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గం కర్నూలు జిల్లా ఉపకార్యం నందు జై భీమ్ ఎమ్మార్పీఎస్ పూలచింత గ్రామ నాయకులు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా నందవరం మండలం పూలచింత గ్రామంలో రేపు అనగా 16-1- 2025వ తేదీన ఉదయం 10 గంటలకు జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత,అన్ని కులాల సమాన మానవ ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ ప్రారంభోత్సవం ఉంటుంది. కావున రాష్ట్ర నలమూలల నుండి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓసి కులాలు అందరు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిస్తూ, గ్రామం ఎంట్రన్స్ నుండి శాంతియుతంగా ర్యాలీ చేపట్టి,విగ్రహావిష్కరణ చేసి, సభ దగ్గరికి వెళ్లి, వక్తలు అమూల్యమైన సందేశాన్ని ఇచ్చి, అంబేద్కర్ అందరివాడు రాబోయే రోజుల్లో బడుగు బలహీన వర్గాలను ఐకమత్యం చేసి, అంబేద్కర్ కలలు కన్న రాజ్యం సాధించడం తథ్యమని, ప్రశ్నించే తత్వాన్ని, పోరాడే తత్వాన్ని, నేర్పించి రాష్ట్ర వ్యాప్తంగా త్యాగ ఉద్యమాలకు సిద్ధమయ్యే విధంగా బోధిస్తామని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా కార్యదర్శి చిలకలడోన మాదిగ రత్నం, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ప్రధాన కార్యదర్శి శావల శాంతిరాజు మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల కన్వీనర్ పురంపోగు సురేష్ మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ పూలచింత గ్రామ ఇన్చార్జి ఇర్మియా మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ పూలచింత గ్రామ నాయకుడు ఈరన్న మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం అభివృద్ధి దిశగా.. ఆపరేషన్ పోచమ్మ.

**హైదరాబాద్ పెన్ పవర్:** రామగుండం నియోజకవర్గం గత పాలకుల తో పది సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోక రామగుండం ప్రాంతాన్ని బొందల గడ్డగా మార్చారు. రామగుండం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నుండి అత్యధిక మెజార్టీతో గెలిచిన రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు రామగుండం అభివృద్ధి కోసం పనులు చేసుకుంటూ పోతున్నారు.

**ఆపరేషన్ పోచమ్మ.**

మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న అక్రమంగా కొందరు బడా నాయకులు అధికార బలంతో మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా రూములను వేసి కిరాయిలు వసూలు చేస్తున్నారు. ఆపరేషన్ పోచమ్మ పేరుతో రామగుండం ఎమ్మెల్యే

మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న అక్రమ కట్టడాలను మున్సిపల్ అధికారులు రాత్రి అక్రమ కట్టడాలను కూల్చి వేశారు. అక్రమ కట్టడాల కూల్చడం పట్ల రామగుండం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రామగుండంలో ముగ్గురు బడా నాయకులు అక్రమ రూములను కూల్చి వేయడం పట్ల రామగుండం ప్రజలు మున్సిపల్ అధికారులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు

**300 కోట్లతో రామగుండం అభివృద్ధి దిశగా.**

300 కోట్లతో రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా రామగుండం ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఆర్సిఓ క్లబ్ నుండి సింగరేణి కోటర్స్ ను తొలగించడం కాకుండా తొలగించిన స్థానంలో షాపింగ్ కాంప్లెక్స్ లో షాపులో కోల్పోయిన వారికి షాపులు కేటాయించడానికి పూనుకున్నట్లు సమాచారం. ఆర్ సి ఓ క్లబ్ నుండి స్థానిక ప్రధాన చౌరస్తా వరకు 100 ఫీట్ల రోడ్డు,

కళ్యాణ్ నగర్,లక్ష్మీ నగర్ లోని స్థలం వెసులుబాటు గల్లీల ఆధారంగా కొన్ని కొన్ని ఏరియాలో 60 ఫీట్లు 80 ఫీట్లు చేసే ఆలోచన ఉన్నట్టు సమాచారం. అలాగే బుకోళ్ల షాపులు కూడా తొలగించే ఆలోచనలో ఉన్నట్లు ప్రజలనుకుంటున్నారు. అశోక్ నగర్ మసీదు దగ్గర నుండి రీగల్ షూ మార్ట్ వరకు 100 రోడ్డు, గణేష్ నగర్ నుండి నేరుగా లక్ష్మీ నగర్ వరకు ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసరాలు పరిస్థితిలో హాస్పటల్లో అంబులెన్స్ వెళ్లడానికి 100 నుండి 80 రోడ్డు వేయడానికి పూనుకున్నారు. అలాగే ముఖ్యంగా లక్ష్మీ నగర్, ప్రధాన చౌరస్తా, కళ్యాణ్ నగర్ వరకు రోడ్లు వెడల్పు, సెంట్రల్ లైటింగ్, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అడుగడుగునా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. రామగుండంలో 50 డివిజన్లో డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలతో అభివృద్ధి శ్రీకారం.

**రామగుండం అభివృద్ధికి సహకరిస్తాం.**

రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి స్థానిక నాయకులు వ్యాపారస్తులు, న్యాయవాదులు, రామగుండం నియోజకవర్గం ప్రజలు ప్రాంత అభివృద్ధికి సహకరిస్తామని అంటున్నారు. అలాగే షాపులు కోల్పోయిన వారికి కొత్తగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ లో అవకాశాలు కల్పిస్తే బాగుంటుందని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు.

# అంబరాన్నంటిన సంక్రాంతి సంబురం

**కత్తులు దూసిన కోళ్లు**
**చేతులు మారిన వందల కోట్లు..**



**హైదరాబాద్ పెన్ పవర్:**కోడిపందేలు గుండాటలు పేకాటల్లో ఎన్ని కోట్లు చేతులు మారతాయో లెక్కగట్టి చెప్పేందుకు ప్రత్యేకంగా మనుషులేం ఉండరు. కాకపోతే. ఒక్కో బరిలో తీస్తున్న నోట్ల కట్టలు పెడుతున్న పందేలను చూస్తే ఎన్ని కోట్లు చేతులు మారుతున్నాయో అంచనా వేయొచ్చు. ఈ రెండ్రోజుల్లోనే అంటే భోగి, సంక్రాంతికి కలిపి కనీసం వెయ్యి కోట్ల రూపాయల దాకా చేతులు మారి ఉంటాయని అంచనా వేస్తున్నారు. కోడిపందేలు భోగి, సంక్రాంతి, కనుమల్లోనే కాదు పండక కు వారం ముందే మొదలవుతాయి. పండగ తరువాత కూడా నడుస్తుంటాయి. ఈ లెక్కన పోయిన ఏడాది ఏకంగా 3వేల కోట్ల రూపాయలు చేతులు మారినట్టు తెలుస్తోంది. ఈసారి సంక్రాంతి సీజన్లో 3వేల కోట్లు దాటుతుందని అంచనా. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లో భోగి నాడే 175 కోట్ల రూపాయల పందేలు జరిగినట్టు చెబుతున్నారు. ఇక మొత్తం గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా, గుంటూరు, రాయలసీమ జిల్లాల్లో జరిగే కోడిపందేలను కూడా లెక్కేస్తే ముక్కున వేలేసుకోవాల్సిందే కృష్ణా జిల్లాలో అతిపెద్ద బరిగా ఉన్న అంపాపురంలో ఏకంగా 10 కోట్లకు పైన పందేలు జరిగినట్టు చెబుతున్నారు. పైగా ఈసారి ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాజకీయ నాయకుల చేతుల మీదుగా కోడిపందేలు ప్రారంభమయ్యాయి. దీంతో చాలాచోట్ల పోలీసులు చూసీ చూడనట్టుగా వ్యవహరించారు. ఈసారి ఏపీ సరిహద్దున ఉన్న తెలంగాణ జిల్లాల్లోనూ జోరుగా కోడిపందేలు జరిగాయి. భోగికి ముందే తెలంగాణలోని ఆంధ్రా సరిహద్దుల్లో కోట్ల రూపాయలు చేతులు మారాయి.

ఈసారి పందాల్లో ట్రెండ్ మార్చారు. లక్షల విలువైన బహుమతులను సైతం ప్రకటించారు. కోడిపందేల్లో గెలిచిన వారికి మహీంద్రా థార్ కారు, బుల్లెట్ బండ్లు, యూనికార్న్ బైక్‌లను గిఫ్టులుగా ఇస్తున్నారు. పందేలు ఆడడాని కి కోళ్లతో వచ్చిన కొందరు బైక్‌లు గెలిచి రయ్‌మంటూ ఇళ్లకెళ్లారు. అలాగని డబ్బులు ఇవ్వరని కాదు. పందెంలో గెలిచిన డబ్బులతో పాటు బైక్‌లు, కార్ కూడా గిఫ్ట్‌గా ఇస్తున్నారు. వీలైనన్ని ఎక్కువ పందేలు జరిపిస్తే, నిర్వాహకులకు కూడా ఎక్కువ కమిషన్ వస్తుంది అందుకే ఈ ప్లాన్ వేసినట్టు తెలుస్తోంది

## ప్రభుత్వ భూములు స్వచ్ఛందంగా అప్పగించాలి



**రాజన్న సిరిసిల్ల పెన్ పవర్:**జిల్లాలో ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా అప్పగించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో ప్రభుత్వ భూమి అప్పగింత పై ఎస్పీ అఖిల్ మహజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ. తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన కూనవేణి నర్సయ్య గ్రామ సర్వే నెంబర్ 464/4లో గల 5 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేసుకుని సాగు చేసుకుంటున్నాడని ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ తెలిపారు. తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన బుస్స లింగం గ్రామ సర్వే నెంబర్ 365/అ/2లో ఎకరం ప్రభుత్వ భూమిని ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ వివరించారు.

జిల్లాలో ఎవరైనా భూ ఆక్రమణలకు పాల్పడి ఉంటే సదురు భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించాలని, ఈ భూములను పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తామని, పేద ప్రజలకు ఇంటి పట్టాల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు.

2018 నుంచి 2023 వరకు ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉంటూ రైతు బంధు, పీఎం కిసాన్ మొదలైన ప్రభుత్వ పథకాలు లబ్ది పొందినందుకు ఆ సొమ్ము రికవరి కోసం డిమాండ్ నోటీసు జారీ చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## మాజీ మంత్రి కేటీఆర్ కు సుప్రీంకోర్టు షాక్



**హైదరాబాద్ పెన్ పవర్:**ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్ దాఖలు చేసిన క్యాష్ పిటిషన్ ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టులో ఎస్ ఎల్ పి, వేసిన విషయం తెలిసిందే. అయితే ఈ పిటిషన్‌పై తాజాగా సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. దీంతో బేలా ఎం. త్రివేది ధర్మాసనం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో పూర్తి స్థాయిలో విచారణ జరగాలని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. హైకోర్టు ఆదేశాల్లో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది.

ఈ కేసులో పూర్తిస్థాయిలో విచారణ జరపాలని, న్యాయస్థానం అభిప్రాయ పడింది, దీంతో కేటీఆర్ విచారణ ఎదుర్కోనున్నారు . ఇప్పటికే ఏసీబీ ఆయనను ఒకసారి విచారించింది, మరోసారి కుడా విచారించనుంది.

## ఆకట్టుకుంటున్న కైట్ ఫెస్టివల్

**సికింద్రాబాద్: పెన్ పవర్:**సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరుగుతున్న అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్ అందరిని అకట్టుకుంటోంది. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో పిల్లలు, పెద్దల తో పాటు వయస్సు తో సంబంధం లేకుండా కైట్ ఫెస్టివల్ లో పెద్ద ఎల్ సంఖ్యలో పాల్గొన్నారు ఇందులో భాగంగా కైట్ ప్రియుల ను ఆకర్షించే విధంగా గాలి లో వివిధ రకముల పతంగులు ఫార్నర్స్ ఎగరవేస్తూ అందరిని ఆకర్షింప జేస్తున్నాయి. అదేవిధంగా అన్ని జానర్స్ కు సంబంధించిన ఫుడ్ స్టాల్స్ , వివిధ రకాల బొమ్మలు, స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. సంక్రాంతి పండగ వేల పిల్లలు పతంగులు ఎగరేస్తూ ఆనందంగా గడుపుతున్నారని, ఇలా నిర్వహిస్తున్న ప్రభుత్వానికి , కల్చరల్,టూరిజం అధికారులకు ఇక్కడికి వచ్చిన కైట్ ప్రియులు తల్లి తండ్రులు కృతజ్ఞ తలు తెలిపారు.

## ఆర్ఎస్ఎస్ నేతవి దేశద్రోహం మాటలు

**హైదరాబాద్ పెన్ పవర్:** డిల్లీలో ఏఐసిసి హెడ్ క్వార్టర్స్ ప్రారంభోత్సవంలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి పాల్గొన్నారు.
వైఎస్ షర్మిలా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొనడం సంతోషకరం. ఇది భవనం మాత్రమే కాదు. ఇది కాంగ్రెస్ లెగసి. ఇది కాంగ్రెస్ పార్టీ మ్యూజియం. కాంగ్రెస్ చరిత్ర మొత్తం ఇక్కడ ఉంది. భారత దేశ పునాదులు,శ్రమ,మొత్తం ఇక్కడ కనిపించాయి. దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగాలు అన్ని ఇక్కడ కనిపించాయి. కాంగ్రెస్ పార్టీ అంటే ఈ దేశం కోసం చేసిన త్యాగం. ఈ దేశం కోసం పునాదులు వేసింది. ఈ దేశానికి కాంగ్రెస్ సారథ్యంలో రాజ్యాంగాన్ని రూపొందించింది. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు,ఈ దేశ పౌరులకు శుభాకాంక్షలు. ఆర్ఎస్ఎస్ ముఖ్యనేత ఒక వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 1947 లో స్వాతంత్ర్యం రాలేదు అన్నాడు. రాం మందిర్ కట్టినప్పుడే స్వతంత్రం అన్నాడు. ఇది దేశ ద్రోహం మాటలు. ఇది టెర్రరిస్ట్ వాఖ్యలు. దేశ ప్రజలు ఆలోచన చేయాలి. ఈ మాటలను గమనించాలని అన్నారు.
వీళ్ళ వ్యవహారం టెర్రరిజం లా ఉంది. ఆలోచన తీరు ఎలా ఉందో ప్రజలు గమనించాలి. ఆర్ఎస్ఎస్ కి స్వాతంత్ర్య పోరాటానికి సంబంధం లేదు. స్వాతంత్ర్య పోరాటంలో ఆర్ఎస్ఎస్ పాత్ర,శ్రమ లేదు. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది అని ఆర్ఎస్ఎస్ ఏడుపు ఈ దేశం కోసం పోరాటం చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే. రాహుల్ గాంధీ ఈ దేశం కోసం పోరాటం చేస్తున్నాడు. రాహుల్ టీం లో నేను భాగస్వామ్యం అయినందుకు నేను గర్వంగా ఫీల్ అవుతున్నానని అన్నారు.

### భారతీయ ఎన్నికలపై కామెంట్ చేసిన ఫేస్‌బుక్ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ మెటా సంస్థ క్షమాపణలు

**హైదరాబాద్ పెన్ పవర్:** భారతీయ ఎన్నికలపై కామెంట్ చేసిన ఫేస్‌బుక్ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్తరపున మెటా సంస్థ క్షమాపణలు చెప్పింది. కోవిడ్19 సమయంలో సరైన రీతిలో చర్యలు తీసుకోని ప్రభుత్వాలు కూలినట్లు జుకర్‌బర్గ్ ఇటీవల కామెంట్ చేశారు. అయితే ఆ దేశాల్లో భారత్ కూడా ఉన్నట్లు జుకర్‌బర్గ్ పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యల పట్ల మెటా సంస్థ ఇవాళ సారీ చెప్పింది. మెటా ఇండియా పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ శివనాథ్ తూక్రల్ తన ఎక్స్ అకౌంట్‌లో జుకర్‌బర్గ్ తరపున క్షమాపణలు చెప్పారు.కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఆ సారీ స్టేట్మెంట్‌ను ట్యాగ్ చేశారాయన. కోవిడ్ తర్వాత అనేక దేశాల్లో జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీలు ఓటమి చవిచూశాయన్న విషయం అనేక దేశాల్లో నిజమైందని, కానీ ఇండియా విషయంలో అది నిజం కాలేదన్నారు. ఆ తప్పు పట్ల తాము క్షమాపణలు చెబుతున్నట్లు వెల్లడించారు. మెటా సంస్థకు ఇండియా చాలా కీలకమైన దేశమని పేర్కొన్నారు.మరో వైపు మెటా సంస్థకు సమ్మన్లు జారీ చేయనున్నట్లు ఐటీ, కమ్యూనికేషన్స్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నిశికాంత్ దూబే తెలిపారు. కోవిడ్ తర్వాత సుమారు 20 దేశాల్లో ఆయా పార్టీలు అధికారాన్ని కోల్పోయాయి. కానీ ఇండియాలో మాత్రం అలా జరగలేదు.

# మాజి ఆర్మీ సైనికులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం




**హైదరాబాద్ పెన్ పవర్:**
రామగిరి మండలం సెంట్రింగ్ కాలనీలో మాజీ సైనికులను లైన్స్ క్లబ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. సైనికుల దినోత్సవం సందర్భంగా సెంటినరికాలని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దేశ మాజి ఆర్మీ సైనికులకు బుధవారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఒసిపి 2 ప్రాజెక్టులో పనిచెస్తున్నా మాజీ సైనికులు కోట రవీందర్ రెడ్డి,మదన్ ప్రసాద్, కసిం ,దర్మెందర్ లను ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షులు మొలుమురి శ్రీనివాస్ మాట్లాడుతూ మనం ఈరోజు ప్రశాంత జీవనం గడుపుతూ సంతోషంగా ఉన్నామంటే దానికి కారణం భారత సైనికులు, 24 గంటలు సరిహద్దుల్లో దేశానికి కాపలా కాస్తూ ఎడారి ఎండల్ని, కాశ్మీరు మంచును, మేఘాలయా వర్షాలను లెక్కచేయకుండా దేశరక్షణలో ప్రాణత్యాగానికైనా సిద్ధపడుతారు. కోట్లాది భారతీయుల కోసం తమ కుటుంబాలకు దూరంగా మంచుగడ్డల్లో, ఎముకలు కొరికే చలిలో విధులు నిర్వర్తిస్తూ దేశాన్ని కంటికి రెప్పలా కాపలా కాస్తున్నారు.
వారి గౌరవించాటం మన బాధ్యత అని తెలిపారు.మాజి ఆర్మీ సైకులను ఆర్మీ డే సందర్బంగా మమ్ములి సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యమంలో ఓ సి పి 2 సంక్షేమ అధికారి ప్రీతి, గంట రమణారెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు ఎల్లంకీ రామారావు,మేకల మారుతి యాదవ్,పరాంకుశం శ్రీనివాస చారి మరియు కార్మిక సంఘ నాయకులు ఎంఆర్సీ రెడ్డి, రామిడ్ల మనోహర్, సంతోష్,సదానందం,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత వాయుసేన అమ్ములపొదిలోకి మరో మూడు యుద్ధనౌకలు

**హైదరాబాద్ పెన్ పవర్:**భారత వాయుసేన అమ్ములపొదిలోకి మరో మూడు యుద్ధనౌకలు వచ్చి చేరాయి. అధునాతన ఐఎన్ఎస్ సూరత్ ఐఎన్ఎస్ నీలగిరి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ యుద్ధనౌకలను ముంబైలోని నేవల్ డాక్‌యార్డ్‌లో ప్రధాని మోదీ వీటిని ప్రారంభించారు. అనంతరం మూడు నౌకలను జాతికి అంకితం చేశారు. ఇలా ఒకేసారి మూడు యుద్ధ నౌకలను ప్రారంభించడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి. వీటి రాకతో నేవీ బలం పెరుగనుంది.యుద్ధ నౌకలు భారత సైన్యానికి మరింత శక్తినిస్తాయని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణరంగంలో మేకిన్ ఇండియా ఆవిష్కృతమవుతోందన్నారు. ప్రపంచంలో బలమైనశక్తిగా భారత్ మారుతోందని వ్యాఖ్యానించారు.
దేశీయ విధానంలోయుద్ధనౌకల విశేషాలు..
ఐఎన్ఎస్ సూరత్.. ఇది పీ15ః గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేసిన నాలుగో యుద్దనౌక. ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత అధునాతన డిస్ట్రాయర్ వార్‌షిప్‌లలో ఒకటి. దీనిని 75 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేశారు. ఇందులో అత్యాధునిక ఆయుధాలు, సెన్సార్ ప్యాకేజీలు, అధునాతన నెట్‌వర్క్-సెంట్రిక్ సామర్థ్యాలు ఉన్నాయి.
ఐఎన్ఎస్ నీలగిరి.. పీ17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్ట్ మొదటి నౌక. దీనిని శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో ఇండియన్ నేవీకి చెందిన వార్‌షిప్ డిజైన్ బ్యూరో రూపొందించింది. సముద్రంలో ఎక్కువసేపు ఉండటం దీని సామర్థ్యం. అలాగే ఇందులో అధునాతన టెక్నాలజీతో రూపొందించారు. ఇది తరువాతి తరం స్వదేశీ యుద్ధనౌకలను సూచిస్తుంది.
ఐఎన్ఎస్ వాఘ్‌షీర్.. పీ75 స్కార్పెన్ ప్రాజెక్టులో భాగంగా రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. జలాంతర్గామి నిర్మాణంలో ఫ్రాన్స్‌కు చెందిన నేవల్ గ్రూప్ భాగస్వామ్యమైంది. సముద్ర భద్రతలో ఈ యుద్ధనౌక కీలకం కానున్నది.యుద్ధనౌకల తయారీ గర్వకారణమన్నారు.

# అందరికీ అండగా ఉండి సమస్యలను పరిష్కరిస్తాం

**నారావారిపల్లెలో మంత్రి నారా లోకేష్ 56వ రోజు ప్రజాదర్బార్**

**ప్రజల నుంచి అర్జీలు స్వీకరణ**

**హైదరాబాద్ పెన్ పవర్::** కూటమి ప్రభుత్వంలో అందరికీ అండగా ఉండి సమస్యలను పరిష్కరిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. నారావారిపల్లెలో సంక్రాంతి వేడుకల అనంతరం 56వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న వారి నుంచి అర్జీలు స్వీకరించారు. అనారోగ్యానికి గురైన తన తండ్రి వైద్యానికి సుమారు రూ.2 లక్షల వరకు ఖర్చయ్యాయని, సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేయగా టీడీపీ సానుభూతిపరుడిననే కక్షతో గత వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందని తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన వి.లీలాకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికి పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్న తనకు సీఎంఆర్ఎఫ్ ద్వారా చేయూత అందించి ఆదుకోవాలని విన్నవించారు. జర్మనీలో ఎంఎస్ చదువుతున్న తన కుమార్తె గురుతేజస్వినికి విదేశీ విద్యా దీవెన పథకం కింద ఆర్థిక సాయం అందించాలని తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం అనుప్పల్లి గ్రామానికి చెందిన ఆకా హైమావతి విజ్ఞప్తి చేశారు. పేద కుటుంబానికి చెందిన తాను ప్రైవేటు బ్యాంకులో రుణం తీసుకుని తన కుమార్తెను ఉన్నత విద్య కోసం విదేశాలకు పంపానని, విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా ఆదుకోవాలని కోరారు. లోకోమోటర్ వైకల్యంతో బాధపడుతున్న తన కుమార్తెకు సదరన్ సర్టిఫికెట్ ఇవ్వడంతో పాటు పెన్షన్ మంజూరు చేయాలని కడప జిల్లా చెన్నూరు మండలం దౌలతాపురానికి చెందిన సీహెచ్ మాధవి విన్నవించారు. తిరుపతి జిల్లా తిరుచానూరులోని వినాయకాపురంలో 120 మంది వరకు ఇళ్లు నిర్మించుకుని గత 43 ఏళ్ళుగా నివాసం ఉంటున్నామని, పట్టా కోసం రెవెన్యూ అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ ఫలితం లేదని మాజీ ఎంపీటీసీ ఎన్.అరుణాచలం ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబాలకు చెందిన తమకు ఇళ్ల పట్టాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తన ఇద్దరు కుమారుల చదువు భారంగా మారిందని, ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తొండవాడకు చెందిన జే.బాలకిషోర్ కోరారు. ఎంబీయే చదివిన తన కుమారుడికి తిరుమల తిరుపతి దేవస్థానం నందు ఉద్యోగ అవకాశం కల్పించాలని చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం 104దేవళంపేటకు చెందిన కె.జ్యోతిశెట్టి విజ్ఞప్తి చేశారు. ఆయా విన్నపాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.